Postal Regd. No. VSP-142/07-09

**✶ యేసుక్రీస్తు అందరికీ ప్రభువు**

CHRISTAVANAADU Telugu Fortnightly
Circulated in Andhra Pradesh

HEAD OFFICE : 17-108, SANJAY GANDHI COLONY, HANUMANTHAVAKA JUNCTION, BEHIND DURGA TEMPLE, VISAKHAPATNAM - 40

RNI APTEL /2006/17980
e-mail : christavanaadu1@yahoo.co.in.

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం సంపుటి : 1 సంచిక : 24 ఎడిటర్ : **వై. కనకరాజు** 2007 ఆగష్టు 1-15 పేజీలు : 8 వెల : రూ. 5/-

(గత సంచిక తరువాయి....)

***✶ప్రధాన యాజకులును, పెద్దలును యేసుక్రీస్తు మీద నేరము మోపినప్పుడు ఆయన ప్రత్యుత్తరమియ్యలేదు. కాబట్టి అధిపతియైన పిలాతు నీ మీద వీరెన్ని నేరములు మోపుచున్నారో నీవు వినలేదా? అని ఆయనను అడిగెను. అయితే ఆయన "యొకమాట్కైనను" అతనికి ఉత్తరమియ్యలేదు గనుక అధిపతి మిక్కిలి ఆశ్చర్యపడెను.***


*✶రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము*




*పై లేఖనంలో...... దోషారోపణ జరిగినపుడు ఎవ్వరైనా వాదించుటకద్దు. కానీ ప్రభువైన యేసుక్రీస్తు అందుకు భిన్నంగా మౌనం వహించారు. ఆ రోజుల్లోనే కాదు నేటిదినాల్లో కూడా ఎవ్వరైనా మనపై నేరారోపణ చేస్తే ఊరుకుంటామా? ఊరుకోము. యేసుక్రీస్తు నాటిదినాల్లో మంచి బోధకునిగా, ఎందరినో స్వస్థపరచినవానిగా కొందరిని బ్రతికించినవానిగా మరెందరినో మంచి మార్గాన నడిపినవానిగా గుర్తింపబడ్డారు. అయిననూ ఆయన అధిపతి యెదుట "నేనురాజునే" అని తప్ప మరేమియు పలుకలేదని బైబిలునందు స్పష్టంగా గోచరిస్తుంది. మౌనంగా ఆయనుంటూనే తను అనుకున్నది సాధించినట్లు కనబడుతుంది. ఆయన బోధించినది దేవుని గూర్చిన*

2లో...

**మినిస్ట్రీలు చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?**



కె.ఎ.పాల్ × కాంగ్రెస్



7లో...

**ఎయిడ్స్‌కు సరికొత్త చికిత్స**

6లో...

**సంఘపెద్దలు గెద్దలా...? పాస్టర్లు పాలెగాళ్లా...?**

**చాకిరేవు**

5లో...



**దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం**

3లో...

## ప్రధాని ముదిగొండ సందర్శించాలి

## చంద్రబాబు



హైదరాబాద్, క్రైస్తవనాడు ప్రతినిధి:- పోలీసులు జరిపిన కాల్పులలో ఆరుగురి ప్రాణాలు బలి తీసుకున్న ముదిగొండను ప్రధాని మంత్రి మన్మోహన్ సింగ్ సందర్శించి బాధితులను పరామర్శించాలని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు. ప్రధాని ముది గొండను సందర్శించకపోవడాన్ని నిరసిస్తూ నిరసన దీక్ష చేపడుతున్నట్టు ఆయన తెలిపారు. వై.ఎస్.రాజశేఖర రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్ల కాలంలో ఐదుసార్లు కాల్పులు జరిపి తన బుద్ధిని బయట పెట్టుకున్నారని ఆయన విమర్శించారు. పేదల రక్తంతో తన దాహం తీర్చుకుంటున్న వై.ఎస్. ముఖ్యమంత్రి పదవికి తగదని, వెంటనే ఆయన రాజీనామా చేయాలన్నారు.

## సంజయ్‌దత్‌కు ఆరేళ్ల జైలుశిక్ష

ముంబయి, క్రైస్తవనాడు ప్రతినిధి : ఆయుధ ఉల్లంఘన చట్టం కింద బాలీవుడ్ సినీ నటుడు సంజయ్ దత్‌కు ముంబై ప్రత్యేక న్యాయస్థానం ఆరేళ్ళ జైలు శిక్షను విధించిం ది. 25 వేల అప రాధంగా విధించింది. ఈ కేసులో దత్ న్యాయవాది చేసిన విజ్ఞప్తిని ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి పిజి. కోడే తిరస్కరించారు.

తీర్పు వెలువడిన మరుక్షణమే సంజయ్ దత్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. అయితే, ఈ కేసులో శిక్ష పడిన పక్షంలో నిబంధనలతో అమలుచేయాలని సుప్రీంకోర్టులో దాఖలు చేసిన

2లో...



**✶ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం**

(మొదటి పేజీ తరువాయి...)
జ్ఞానం. అది నేడు బైబిలు రూపంలో లోకాన విలసిల్లుతుందనే నిజం మనం ఎరిగినవారిగా ఉంటున్నామా? ఆలోచించండి! ఆయన మౌనియై దేవుడు తనను గూర్చి ప్రవక్తయైన యెషయా ద్వారా వ్రాయించిన లేఖనం నెరవేర్చారని గ్రహించాలి. ఆవిధంగా లేఖన నెరవేర్పు గావించి తాను నెరవేర్చాలనుకున్న దేవుని చిత్తాన్ని నెరవేర్చారు. దేవునికి ఇష్టమైన కుమారునిగా లోకాన ఆనాటి నుండి నేటివరకు గుర్తించబడ్డారు. యేసుక్రీస్తు మాదిరిగా దేవుని ఇష్టాన్ని ఎరిగి జీవించువారెవరైనా లోకాన ఉన్నతులుగా జీవిస్తారనేది నిర్వివాదాంశం. యేసుక్రీస్తు నెరవేర్చిన ప్రవచన లేఖనమేమిటో కూడా ఒకసారి చూద్దాం...

***✶అతడు దౌర్జన్యము నొందెను. భాధింపబడినను అతడు నోరు తెరువలేదు. వధకు తేబడు గొర్రెపిల్లయు బొచ్చు కత్తిరించువానియెదుట గొర్రెయు "మౌనముగా"నుండునట్లు అతడు నోరు తెరవలేదు.***




ప్రియమైన వారలారా ! ప్రభువైన యేసుక్రీస్తు మార్గాన్ని అనుసరించుట మతము మారుట కాదని గ్రహించండి. మతాలు లోకాన మనమేర్పరచుకున్నవేగానీ, దేవునిచే ఏర్పరచబడలేదని గ్రహించుకుందాం. మనందరికిని దేవుడు ఒక్కడే! ఆయనే మనందరికిని తండ్రియని బయల్పరచిన ప్రభువైన యేసుక్రీస్తుని మహోన్నతునిగా మా జీవితాలలో స్తుతిస్తున్నాం. దేవునిని దేవునిగా మహిమపరిచిన ప్రభువైన యేసుక్రీస్తుని బోధనలే క్రైస్తవులు నేడు లోకాన ప్రకటిస్తున్నారు. మిడిమిడి జ్ఞానం గల బోధకుల వలననే కొన్ని చోట్ల క్రీస్తు విమర్శింపబడుట జరుగుతుందని పండితులైన క్రైస్తవులు భావిస్తున్నారు. ఈ విషయమై బోధకులు కూడా దేశ సార్వభౌమత్వానికి గానీ, ప్రజామనోభావాలను నొప్పించు విధంగా గానీ తమ బోధలు ఉండకుండునట్లు తగు జాగ్రత్త వహించాలి. ఇతర మతాల్ని గానీ, వారు ఆరాధించే వాటిని గానీ కించపరచు అధికారం ఎవ్వరికినీ లేదని గుర్తించాలి. అలా ఎవరైనా పొరపాటున ప్రవర్తిస్తే సరిచేసుకోవాలే గానీ వితండవాదాలకు దిగరాదు. బలవంతంగా ఎవ్వరూ ఎవ్వరినీ మార్చలేరని గుర్తెరగాలి. ప్రజల ఆలోచనాధోరణిని మంచివైపు మళ్లించుటకే ప్రయత్నించాలి. మానవత్వం మన ప్రతి అడుగులో కనబరచాలి. అప్పుడు మనమే లోకాన ఉన్నతులముగా గుర్తించబడతాము. ఆలాగున ప్రవర్తించు క్రైస్తవులందరు "మహోన్నతుడు" అయిన యేసుక్రీస్తును లోకాన బలంగా ప్రకటిస్తారు. దేవుడు మనకా శక్తిని నిరంతరం దయచేస్తుందన్నందుకు దేవునికి స్తోత్రములు.

## సంజయ్‌దత్‌కు ఆరేళ్ళ జైలుశిక్ష

(మొదటి పేజీ తరువాయి...)
పిటీషన్‌పైవ విచారణకు రానుంది. అంతకుముందు. న్యాయమూర్తి పి.జి.కోడే మాట్లాడుతూ దత్‌పై సానుభూతి ఉన్నప్పటికీ జాతిక్షేమం దృష్ట్యా న్యాయ పరిరక్షణకే తొలి ప్రాధాన్యమన్నారు.

ఇప్పటికే 16 నెలల జైలుశిక్ష అనుభవించిన సంజయ్‌దత్, ప్రత్యేక కోర్టు విధించిన శిక్షను సుప్రీం కోర్టు ఖరారు చేసిన పక్షంలో మిగిలిన శిక్షా కాలం అనుభవించాల్సి ఉంది. 1993లో ముంబైలో జరిగిన వరుస బాంబు పేలుళ్ళలో 257 మంది ప్రాణాలు కోల్పోగా 713 మంది గాయాలు పాలైన సంగతి విదితమే.

# దేశంలో పెరుగుతున్న 'పి-3' పోలియో

పోలియోకు కారణమయ్యే వైరస్ రకాల్లో అరుదైన వైరస్ పి3 ఒక్కసారిగా పెరిగినట్లు గుర్తించారు. 1999 తరువాత మొదటిసారిగా పి3 పోలియోకేసులు సాధారణంగా కనిపించే తీవ్రమైన పి1 కేసులకంటే అధికమయ్యాయి. ఈ ఏడాది జూన్ 22 వరకు భారత్‌లో 44 మంది చిన్నారులు పి3 పోలియో బారినపడగా, 38 మంది పి1 బారిన పడ్డారు. వాటిలో 41 ఉత్తరప్రదేశ్‌లో, మిగతా 3 ఉత్తరాఖండ్‌లో నమోదయ్యాయి. పి1 వైరస్ దేశంలో ఎకు&కవగా వున్నా పి3 కేసులు ఒక్కసారిగా పెరగడం కలవర పెడుతోంది. అందుకనే తర్వాతి పల్స్‌పోలియో కార్యక్రమంలో



ఉత్తరప్రదేశ్, ఉత్తరఖండ్‌లోని 25 జిల్లాల్లో మోనోవాలెంట్ పి3 పోలియో టీకాలను ఉపయోగించ నున్నారు. 2006లో 676 మంది దేశంలో పోలియో బారినపడగా, ఈ ఏడాది జూన్22వరకు 82 పోలియో కేసులు మాత్రమే నమోదయ్యాయి. ఉత్తరప్రదేశ్‌లోని చిన్నారుల్లో పోలియోకు నిరోధకశక్తి స్థాయిని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) అధ్యయనం చేయనుంది. 6-12 నెలలు, 36-40 నెలలు వయసు లోపు 400 మంది చిన్నారుల రక్తనమూనాలను ఇందుకోసం సేకరిస్తారు.

పి1, పి2, పి3 పోలియో వైరస్‌లకు చిన్నారుల్లో రోగ నిరోధకశక్తిని పోల్చిచూస్తారు. మార్చి 2008కల్లా ఈ అధ్యయనం పూర్తవుతుంది.

వశిష్ట
యూనివర్సల్ మ్యారేజెస్
క్రైస్తవ వివాహ వేదిక
అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్స్ సంప్రదించండి





43-11-15, బాబూ టవర్స్, సుబ్బలక్ష్మి కళ్యాణమండపం దగ్గర,
రైల్వేన్యూకాలనీ, విశాఖపట్నం - 16
ఫోన్ : 9392608090, 9247827225
0891-6523090

| హెడ్ ఆఫీస్ హైదరాబాద్ | బ్రాంచ్ ఆఫీస్ వరంగల్ |
|---|---|
| 1-9-286/2, బస్టాప్ దగ్గర, రామనగర్ గుండు, హైదరాబాద్-500044 ఫోన్: 040-27074090, 9393608090, 9247802007 | 2-5-305/ఐబిబి లేన్, నక్కలగుట్ట, హనుమకొండ, వరంగల్-506001, ఫోన్: 0870-3209080 9394608090, 93463 57360 |

**గమనిక**
**✶ గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

కమిషన్‌పై మార్కెటింగ్ చేయుటకు ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించండి.

సెల్ : 9346960601

## క్రైస్తవనాడు ప్రథమ వార్షికోత్సవ ప్రత్యేకసంచికలోప్రకటనల ధరలు

| బ్లాక్ & వైట్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావు పేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 7,000/- | 4,000/- |
| మధ్య పేజీల్లో | 8,000/- | 4,500/- | 2,500/- |
| చివరి పేజీ | 12,000/- | 6,500/- | 3,500/- |

| కలర్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావు పేజీ |
|---|---|---|---|
| ముందర పేజీ | ***** | 18,000/- | 10,000/- |
| మధ్య పేజీల్లో | 18,000/- | 10,500/- | 6,000/- |
| చివరి పేజీ | 24,000/- | 13,500/- | 9,000/- |

వివరాలకు
సెల్ నెం.9346960601, 9393121588, 9866113513


మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి. 6 నెలలు లేక సంవత్సర కాంట్రాక్టుకు "ప్రత్యేక రిబేటుకై" ఎడిటర్‌ను సంప్రదించండి.

**క్రైస్తవనాడు పాత పేపర్లు మిస్సయిన వారికి అపూర్వ అవకాశం !**

మొదటిసంచిక 2006 ఆగస్టు 20 నుండి 2007 జూన్ వరకు మొత్తం 20 క్రైస్తవనాడు పేపర్లు A-4 సైజ్ జెరాక్స్ కాపీలు అందమైన 'స్పైరల్ బైండింగు'తో లభించును. కావలసినవారు సంప్రదించండి. పోస్టేజీతో కలిపి రూ.400/- మాత్రమే. ఎం.ఓ. చేసి పొందండి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

సంపుటి :1 సంచిక : 24 ఆగష్టు1-15, 2007



## ఇచ్చుట మేలు

"పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యత" ఈ లేఖనం మన మెన్నోమార్లు బైబిల్లో చదువుతున్నాం. దాని వివరణయు అనేకసార్లు వినేవుంటాము! అయినా మనలో ఎక్కువశాతం వారిలో కనబడే లోపం లోభత్వమే! క్రైస్తవ జీవితాల్లో ఇదెలా ప్రవేశించిందోయని ఆలోచిస్తే బైబిలునందున్న లేఖనమర్మాలను, లేఖనాల్లో వున్న దేవుని ప్రేమను ఎరుగని కాపర్ల బోధలే కారణమని క్రైస్తవపండితుల అభిప్రాయం. మునుపటి దినాలలో ఎందరో క్రైస్తవనాయకులు ఇతర దేశాల వారి సహాయ సహకారాలు పొందేవారు. అలా పొందిన సహాయంలో కొంత విశ్వాసులను బలపరచుటకు ఇచ్చేవారు. అందువల్లే కాబోలు క్రైస్తవుల్లో అధికశాతం వారు ఆనాటి నుండి నేటివరకు పుచ్చుకొనుటయందే ఆనందించువారిగా మారిపోయినట్లు గ్రహించవచ్చుని ఇచ్చుట మాత్రమే తెలిసిన క్రైస్తవులెందరో అభిప్రాయపడుతున్నారు. ఇందునుబట్టి అలా పుచ్చుకొనుటను తప్పుపట్టుటలేదు గానీ, తద్వారా మనమెంత వరకూ దేవుని పనిలో భాగస్తులమవుతున్నామని ఆలోచించువారముగా మనముండాలి. తరువాత తరములో వచ్చిన బోధకులెందరో కేవలం తమ బ్రతుకులను గడుపుటకు మాత్రమే క్రీస్తును ప్రకటించినట్లు తెలుస్తుంది! మొదట్లో క్రీస్తును అంగీకరించిన వారిలో బీదలే అధికశాతం. అందువల్ల వారు ఎవరేమిచ్చినా, పుచ్చుకుని ఆనందించారంటే అర్థముంది. కానీ నేడు అనేక సంఘాల్లో ధనవంతులైన క్రైస్తవులెందరో పుచ్చుకొనుటకు మాత్రమే ప్రయాసపడుతున్నట్లు తెలుస్తుంది! బీదలూ పుచ్చుకుంటూ... ధనవంతులూ పుచ్చుకుంటూ... కాపర్లూ పుచ్చుకుంటూ... బ్రతుకులు సాగిస్తే క్రీస్తు సువార్త పని జరుగుటెట్లు? ఆలోచించండి! పుచ్చుకొనుట అలవాటు పడుటే పెద్దరోగమని అనుభవజ్ఞులు చెప్తుంటారు. సంఘాల్లోనూ, సమాజంలోనూ ధనవంతులు, ఆర్థికలోటు లేనివారు ఎన్నో మంచి పనులు చేయొచ్చు. తద్వారా అనేకుల బ్రతుకులు ఆశీర్వదింపబడతాయి. దేవుని కొరకైనను, దేశం కొరకైనను పనులు చేయువారే లోకంలో బహు ఘనులుగా ఘనులుగా మార్చబడతారు, ఆశీర్వదింపబడతారు. వారిని దేవుడే అలా ఘనులుగా తీర్చిదిద్దుతాడని ఆధ్మాతికవాదుల నమ్మకం, జీవితాంతం పుచ్చుకొనువారిగానే బ్రతికితే మన జీవితాలకు గుర్తింపే ఉండదని ఎరగాలి. ఇచ్చుట అలవాటుగా వున్న వారు తక్కువ సమయంలో ఎక్కువగా లోకంలో ప్రసిద్ధులగుటను చూస్తున్నాం. అలా మనం ఎవర్నయినా చూస్తున్నప్పుడు దైవచిత్తప్రకారం వ్రాయబడిన పై లేఖనాన్ని వారు తమ జీవితాల్లో ఆచరించినవారై ఉంటారని గ్రహించుకోవాలి. మనమూ ఇచ్చుట ధన్యతగా భావించువారముగా జీవించుటకు స్థిర నిర్ణయం తీసుకొని, ఆచరించాలి.

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

**క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.**

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.
ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 9346960601

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

**12**

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.

**భూమిని గూర్చి శాస్త్రవేత్తలు.....**

**భూమిని గూర్చి దేవుని గ్రంథంలో.....**

## శాస్త్రవేత్తల మాట

## బైబిల్ × సైన్స్

(గత సంచిక తరువాయి....)

భూగోళం మొత్తంమీద ఉండే అగ్నిపర్వతాల నుంచి బయటకి వచ్చే లావాలో 75 శాతం సముద్రంలో ఉన్న వాటినుంచీ వస్తుందని శాస్త్రవేత్తలు లెక్కకట్టారు. మొత్తం




లావానంతా కలిపి ఒక పెద్ద పెట్టెలో పోద్దామను కున్నారనుకోండి. మీకు నాలుగు కిలోమీటర్ల పొడవు, 4కిలోమీటర్ల వెడల్పు, 4 కిలోమీటర్ల లోతు ఉండే భారీ పెట్టె కావాల్సి ఉంటుంది. అందులో మూడొంతుల లావా సముద్రాల కింద నుంచి వచ్చేదే మరి!

అతి పెద్దదైన పసిఫిక్ మహాసముద్రంలో ప్రతి 1,000 చదరపు కిలోమీటర్ల సగటున 4 అగ్నిపర్వతాలు ఉన్నాయి. అలా మొత్తం సుమారు 10,00,000 అగ్ని పర్వతాలు ఉన్నాయి. వాటిల్లో 75,000 అగ్నిపర్వతాల ఎత్తు కిలోమీటరుకు పైగానే! సముద్రాల్లో ఎన్ని అగ్ని పర్వతాలు ఉన్నా అవి పేలడం చాలా తక్కువే. గత 10,000 ఏళ్ళలో 8,000 పర్వతాలు పేలితే అందులో సముద్రాలలోనివి కేవలం 300 మాత్రమే.

భూమిమీద అగ్ని పర్వతాలు లాగా సముద్రంలోనివి లావాను ఎక్కువ పైకి ఎగజిమ్మలేవు. ఎందుకంటే వాటిమీద ఎక్కువ నీటి ఒత్తిడి ఉంటుంది. పైగా లావా బయటకు రాగానే వెంటనే నీరు దానిని చల్లబరచడం వల్ల పైపొర గాజులాగా మారిపోతుంది. అంతేకాదు...అందులో చిక్కుకున్న నీరు బయటకు రావటానికి ప్రయత్నించటంతో ఆ లావాలో చిత్రవిచిత్రమైన ఆకారాలు ఏర్పడతాయి కూడా. కొన్ని శిఖరాల్లాగా మొనదేలితే మరికొన్ని పొడవైన పరుపుల్లాగా కనిపిస్తాయి. ఈ మధ్యనే శాస్త్రవేత్తలు సముద్రాల్లో అగ్నిపర్వతాలు పేలినవెంటనే పసిగట్టే కొత్త పరికరాలను రూపొందించారు. పేలినా నీటి ఒత్తిడి వల్ల సముద్రం ఉపరితలం మీద ఎలాంటి మార్పు




కనిపంచదు. సముద్రం లోతు తక్కువ ఉండే చోట్ల అగ్ని పర్వతాలు పేలినపుడు మాత్రం లావా కొంత మేరకు ఒడ్డుకు చేరుకుంటుంది. అప్పుడు అక్కడ నల్లటి ఇసుక ఏర్పడుతుంది. హవాయి ప్రాంతంలోని నల్లటి బీచ్‌లు భూమిమీద ఉండే అగ్నిపర్వతాలు కూడా కారణమే. దగ్గల్లోని పర్వతాలు పేలినపుడు...లావా సముద్రంలోకి



ప్రవహించి, వేగంగా చల్లబడుతుంది. అదే నల్లటి ఇసుకలా మారుతుంది.

సముద్రంలో అగ్ని పర్వతాలు కొన్ని అరుదైన జీవులకు మేలు కూడా చేస్తాయి. వీటినుంచి వెలువడే వేడి, రసాయనాల దగ్గరే బతికే జీవులు ఉంటాయి. ముఖ్యంగా హైడ్రోథెర్మెల్ వెంట్స్ వంటివి అగ్ని పర్వతాల దగ్గరే బతుకుతాయి. వీటిని బ్లాక్‌స్మోకర్స్ అని కూడా అంటారు. ఇవి ఇనుము, జింకు సల్ఫైడ్, కాల్షియం, సల్ఫేట్‌లలో పొడవైన నల్లటి గొట్టాలను ఏర్పాటు చేస్తాయి. నీరు, హైడ్రోజన్ సల్ఫైడ్‌లనే



ఆహారంగా తీసుకుంటాయి. వీటితోపాటు క్లామ్, మస్సెల్స్, ట్యాబ్ వార్మ్‌ల వంటి జీవులెన్నో ఇక్కడే నివసిస్తాయి. ఇంతకీ ఆ అగ్ని పర్వత ముఖద్వారం దగ్గర ఎంత ఉష్ణోగ్రత ఉంటుందో ఊహించగలరా? సుమారు 350 డిగ్రీల సెల్సియస్.

-సేకరణ,వివరణ వై.ఎల్. రవిరాజు.

# 'క్రైస్తవనాడు' పాఠకులకు కృతజ్ఞతాపూర్వక వందనాలు

ప్రియులారా! **క్రైస్తవనాడు** పక్షపత్రిక స్థాపించి మొదటి సంవత్సరం ముగింపులోకి వచ్చేశాం! ఇంతవరకూ మీరు చూపిన ఆదరాభిమానాలను మేము మరువలేము. మీరు **క్రైస్తవనాడు** కొరకు వెచ్చించిన ప్రతి రూపాయి పత్రికాభివృద్ధి కొరకును, దేవుని సువార్త కొరకును వాడబడుతున్నది. ప్రభుసేవా కార్యక్రమాలు మేము ఈ సంవత్సర కాలంలో ఎన్నో జరిగించామంటే దానికి కారణం మీ ప్రోత్సాహమేనని మరొక మారు తెలియజేస్తున్నాం. మీరిచ్చే ప్రతి చందా పత్రిక అవసరాలకు పోను మిగిలింది సువార్తా కార్యక్రమాలకు ఉపయోగిస్తూ ప్రభుసేవలో మిమ్ములను పాలిభాగస్తులను చేయు భాగ్యం ప్రభువు **క్రైస్తవనాడు** ద్వారా మాకిచ్చినందుకు దేవునికి స్తోత్రములు. మీ మీ సంస్థల, వ్యక్తిగత శుభాకాంక్షలు తెలియజేసి **క్రైస్తవనాడు**ను మరింత బలపర్చాలని ఆశిస్తున్నాం. మొదటి వార్షికోత్సవ ప్రత్యేక సంచిక ఆగస్టు ద్వితీయార్ధ సంచికగా వస్తుంది. ఆ పత్రిక ప్రభువును మరింత ఘనపర్చువిధంగా ఉండాలని భావిస్తున్నాము. అందునిమిత్తము పాఠకులైన సహోదరులందరూ ప్రార్థించాలని ఆశిస్తున్నాం! ప్రార్థిస్తారు కదూ...!

**- మీ ఎడిటర్**

## ఎడిటర్ ఫోన్ నెంబర్ మారినది...

గమనించగలరు సెల్:9346960601

# యుక్తి-యుక్తము

(గత సంచిక తరువాయి...)

వివేచనలేనివాడనై ఏమియు నెరుగ నా బుద్ధికిమించిన సంగతులను గూర్చి మాట్లాడితిని. నన్ను నేను అసహ్యించుకొని పశ్చాత్తాప పడుచున్నాను అని పలికెను. అందుకే యోబు తన స్నేహితుల నిమిత్తమై ప్రార్థనచేసి దేవుని కోపము వారిపై పడకుండ చేసెను. అంతేకాదు తన యుక్తమైన ప్రవర్తనతో దేవుని నుండి మరి అధికముగా ఆశీర్వదింపబడెను. అంటే యుక్తిగలవారిపై దేవుని కోపము మండుతుంది. యుక్తముగా ప్రవర్తించువారిపై దేవుని ఆశీర్వాదము అధికముగా ఉంటుంది. ఇది మనం తెలుసుకోవల్సిన ఆత్మీయ సత్యము.

**ఎస్తేరు పలికిన యుక్తమైన మాటలు :** రాజానీ దృష్టికి నేను దయపొందినదాననైన యెడల రాజవైన తమకు సమ్మతియైతే నా విజ్ఞాపననుబట్టి నా ప్రాణమును, నా మనవిని బట్టి నా జనులను (యూదులను) నాకనుగ్రహింపబడుదురుగాక, సంహరింపుబడుటకును, హతము చేయబడి నశించుటకును, నేనును నా జనులను అమ్మబడినవారము. మేము దాసులముగాను, దాసురాండ్రముగాను అమ్మబడిన యెడల నేను మౌనముగా నుందును. ఏలయనగా మా విరోధిని తప్పించుకొనుటకై మేము రాజవగు తమరిని శ్రమపరచుట యుక్తముకాదు. మా విరోధియగు ఆ పగవాడు దుష్టుడైన యీ హామానే అని తనభర్తయైన అహష్వేరోషుతో రాణియైన ఎస్తేరు ఒక సాధారణ స్త్రీ వలె తన ప్రజలైన యూదుల రక్షణ కొరకు దయతో విన్నవించెను. ఎస్తేరు 5:4, & 7: 3-6 వచనాలు ధ్యానించవచ్చు. అయితే 5వ అధ్యాయంలో 14వచనం గమనించినపుడు హామాను భార్యయైన జెరెషు అతని స్నేహితులు చెప్పిన మాటలు కూడా అతనికి యుక్తముగా కనబడినట్లు వ్రాయబడింది. అందుకే ఏబది మూరల ఎత్తుగల యొక ఉరికొయ్య చేయించుము, దానిమీద మొర్దెకై ఉరి తీయింపబడునట్లు రేపు నీవు రాజుతో మనవి చేయుము అని చెప్పినట్లు చూడగలం. అయితే ఇది యుక్తమైనదికాదు కేవలం వారి యుక్తి కాబట్టే రాజు ఆగ్రహించి యుక్తముగా పలికిన మాటలను బట్టి మొర్దెకై కోసం సిద్ధంచేసిన ఉరికొయ్యమీద హామాను ఇంటియొద్ద హామానునే ఉరితీయుమని ఆజ్ఞాపించెను. అలాగే జరిగెను. 7 :9-10.

యుక్తినిబట్టి హామాను బలైపోయాడు.

యుక్తముగా ప్రవర్తించినదానిబట్టి ఎస్తేరును, తన పినతండ్రియైన మొర్దెకైయును మిగిలిన యూదులందరును రక్షింపబడ్డారు. రాజు దయను పొందారు. శత్రువు ఇంటిని స్వాధీనం చేసుకున్నారు, అధికారమును, బహుమానమును పొందుకున్నారు.

**జ్ఞానుల కుయుక్తి :** ఈ లోకములోని జ్ఞానులు కుయుక్తిపరులు, 1కొరింథీ 3:20 లోకరీతిగా వారెంతవారైనను, ఎంతటి జ్ఞానులైనను వారి జ్ఞానము దేవుని దృష్టికి వెర్రితనముగా ఉన్నది. కాబట్టే వారి కుయుక్తిలో ఆయన (దేవుడు) వారిని పట్టుకుంటాడని తెలియ జేస్తున్నాడు పౌలు భక్తుడు. జ్ఞానుల జ్ఞానము కుయుక్తితో కూడినది కాబట్టి అది వ్యర్థమే. కాని దేవుడు యెహోవా యందు భయభక్తులు కలిగి, ఆయన కట్టడలననుసరించి నడుచుకొనుటే జ్ఞానమని, యేసుక్రీస్తునందు విశ్వాసముంచి, పాపక్షమాపణ పొంది పరలోకరాజ్యము చేరుటయే అసలైన జ్ఞానమని అతి పైనుండి వచ్చు జ్ఞానమని, ప్రభువిచ్చు పవిత్రమైన జ్ఞానమని దాని ద్వారానే మానవజాతికి నిత్యజీవము సాధ్యమని దేవుడు తన బైబిల్ గ్రంథంద్వారా సర్వమానవాళికి ప్రకటిస్తున్నాడు.

మీరిట్లు యుక్త ప్రవర్తన గలవారై అజ్ఞానముగా మాటలాడు మూర్ఖులనోరు మూయుట దేవుని చిత్తము అని దేవుడు 1పేతురు 2:15లో తెలియజేశాడు. యుక్తి సాతాను సంబంధమైనది, యుక్తము దేవుని సంబంధమైనది. యుక్తిద్వారా పాపం, మరణం, నిత్యనరకం, పాతాళం యుక్తముద్వారా క్షమాపణ/విడుదల, నిత్యజీవం- పరలోకం - ఇదే దేవుని చిత్తము.

ప్రియ పాఠకా ! ఏదికావాలో నీవే తేల్చుకో.

**- పాస్టర్ మాదం భాస్కర్, కడప**

'క్రైస్తవనాడు'లో
శుభాకాంక్షలు తెలుపు ప్రకటనలకు
రూ.300/-మాత్రమే!
(ఈ ప్రకటన సైజు)
మీ ప్రకటన ఆంధ్రాలో అనేక ప్రాంతాలవారికి తెలుస్తుందని గుర్తించండి!

మీటింగులు,
చర్చి ఫంక్షన్లు
తదితర అవసరాలకు క్లాత్/ డిజిటల్
బ్యానర్లకై సంప్రదించండి
జెసి అమృత ఆర్ట్స్
సెల్ : 9393121588

## టి.వి. లో క్రైస్తవ ప్రసంగాలు

**ఆదివారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో పి. సతీష్ కుమార్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**సోమవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఆర్. సింగ్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో పి. జోషి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**మంగళవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జోయల్ జశ్వంత్ గుమ్మడి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో యు.సోలోమోను ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జాషువా డాన్యియల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
తేజ టి.విలో టి.డి. ప్రసన్న కుమార్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**బుధవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాన్ లాజసర్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో సుదర్శన్ పి.జ్యోతి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జోసెఫ్ కిషోర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**గురువారం :**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. ఎస్తేర్ రాణి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో క్రీస్తుజ్యోతి ఆశ్రమం (ఆర్.సి.ఎం) ఉదయం 6.00 నుంచి 6.30 గంటల వరకు
మా-టి.విలో పి.జె. స్టీఫిన్‌పాల్ ఉదయం 6.30 నుంచి 7.00 గంటల వరకు
తేజ టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**శుక్రవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

**శనివారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. మోషేష్ చౌదరి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో దైవవాక్కి (ముత్తంగి) ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో యజ్ఞమూర్తి వేణుగోపాల్ ఉదయం 6-30 నుంచి 7గంటల వరకు
తేజ టి.విలో జి. శామ్యూల్ ఉదయం 6 నుంచి 6-30 వరకు
తేజ టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
విస్సా చానల్‌లో 7.00 నుండి 7.30 వరకు పి.జె.స్టీఫెన్ పాల్ 'దైవసన్నిధి'
ఈ-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 8-30 నుంచి 9 గంటల వరకు



# చాకిరేవు



- ఎడిటర్

# సంఘపెద్దలు గెద్దలా...? పాస్టర్లు పాలెగాళ్లా...? ③

## ప్రసిద్ధ సంఘాలనే వాటిలో జరుగుతున్నదిదేనా?

ప్రభువుకు మహిమకరమైన సాక్ష్యంగా నిలవాలి. అలా ఉన్న సంఘాలు ఎంతో ఆశీర్వాదానికి నోచుకుంటాయని గ్రహించాలి.

సంఘము అనే కట్టడము మనల్ని పరలోకం చేర్చదు. దానికున్న సిద్దాంతాలు అందున్న పెద్దలు పారంపర్యంగా కల్పించినవైతే అవసలే మనల్ని పరలోకానికి చేర్చజాలవు. కాబట్టి ప్రియులారా మనం పేరున్న సంఘాలకెళ్తున్నాం, మన పాస్టరుని మించినవాడు లేడు. మనకున్న సంఘపెద్దలు లోకంలో

### బేతని సంఘం

ఉన్నతమైనవారు అనే ఆలోచనలు విశ్వాసులకు ఉండకూడదు. సంఘాలు- పుట్టినరోజు, పెళ్లిరోజు, చావులకు వాడుకొనుటకు మాత్రమే ఉపయోగపడ్తున్నాయని అనేకచోట్ల విన్పిస్తుంది. తమ మెంబరుషిప్పులు కేవలం పైవాటికై వాడుకొను ఘనులైన విశ్వాసులు అనేకచోట్ల తారస పడ్తుంటారు. పైగా అదో గొప్ప విషయంగాను చెప్పుకొను విశ్వాసులున్నారు. ఇవన్నియు బేరీజు

### బేతెస్థ సంఘం

వేసుకొని చూస్తే దేవుని ప్రేమను, ఆయన లోకానికై చేసిన కార్యాలను ఘనంగా ప్రకటించవలసిన సంఘాలు, వాటి పెద్దలు అనేకచోట్ల ఇవ్వింధంగా మారుట విచారకరం. చిన్న చర్చిలు, స్వతంత్రంగా కట్టించుకున్న, కట్టుకున్న సంఘాలు ఇప్పుడు ఎక్కువగా కనబడ్తున్నాయి. దేవుని సేవ ఏమైనా జరుగుతుందంటే ఇలాంటి వాటిలో కొన్నిటివల్లేనని

### లూథరన్‌సంఘం

తెలుస్తుంది. వీరితోపాటు పెద్దపెద్ద సంఘాలవారును ప్రభుసేవలో "సంపూర్ణ" భాగస్తులైతే సేవ ఎప్పుడో బహు ఘనంగా విస్తరించేదనుటలో ఎటువంటి సందేహములేదు. రాబోయేరోజుల్లో మీ క్రైస్తవనాడు సంఘాలను వాటి పెద్దలను దర్శించి వివరాలు సేకరించి ప్రకటిస్తుంది. సేవలో బలంగా వాడబడుచున్న సంఘాలు వాటి పెద్దలను పాఠకులకు

### యుసిఐఎం

పరిచయం చేస్తుంది. ఒకర్ని చూసి ఒకరు పురికొల్పబడి సేవలో 'అందరూ' బలంగా వాడబడాలనే క్రైస్తవనాడు కోరుకుంటుంది. విశ్వాసులైన మీరును అలాగే భావిస్తున్నారని నమ్ముతున్నాం! మా కొరకు ప్రార్థించండి.

(మిగతా వచ్చే సంచికలో....)

**(సంఘాలు, వాటి సిద్ధాంతాలపై మీకున్న అభిప్రాయాలను ఆహ్వానిస్తున్నాం)**

**ప్రియులారా! క్రైస్తవనాడు ప్రతినిధులు మీ సంఘాలకొస్తే తగు వివరాలిచ్చి సహకరించాలని కోరుతున్నాం! మీరిచ్చిన వివరాలవల్ల సేవలో అనేకులు మిమ్మును బట్టి పురికొల్పబడాలని ఆశిస్తున్నాం. దేవుని కార్యాలు లేని ఏ సంఘమైనా అదెంత పెద్దదైనా అందున్న పెద్దలు "లోకంలో" ఎంతటి ఘనులైనా క్రైస్తవనాడు "లేఖనాల ప్రకారం" ఎండగడుతుంది! ఎందుకంటే "క్రైస్తవులమైన మనకు" బైబిలే ప్రామాణికం కాబట్టి.**

# తెలుసుకుందాం!

- ❖ గౌతమ బుద్ధుడు ఏ శతాబ్ధంలో జన్మించాడు క్రీసుపూర్వం 6వ శతాబ్ధంలో
- ❖ యజ్ఞయాగాలను గురించి తెలిపే గ్రంథం - యజుర్వేదం
- ❖ జైన మత స్థాపకుడు వర్ధమానుడు
- ❖ జైన మతస్థుల ఇరవై నాల్గవ తీర్థాంకరుడు వర్ధమాన మహావీరుడు.
- ❖ వర్ధమాన మహావీరుడు ఏ నగరానికి చెందిన జ్ఞాత్రిక క్షత్రియుడు - వైశాలి
- ❖ వర్ధమానుడు ఎన్ని సంవత్సరాలు తపస్సు చేసి జనుడైనాడు - 12 సంవత్సరాలు.
- ❖ వర్ధమాన మహావీరుడు బోధించిన ప్రధాన సూత్రాలు పంచవ్రతాలు
- ❖ అస్తేయము అంటే - ఇతరుల అస్తిని అపహరించకుండుట
- ❖ అపరిగ్రహం అంటే ఏమిటి - అవసరానికి మించి ఆస్తి లేకుండుట.
- ❖ సిద్ధార్థుడు ఏ తెగకు చెందిన క్షత్రియుడు - శాక్య
- ❖ శాక్యుల రాజధాని ఏది - కపిలవస్తు
- ❖ బౌద్ధమతాన్ని స్థాపించినది ఎవరు - బుద్ధుడు
- ❖ గౌతమ బుద్ధునికి ఎక్కడ జ్ఞానోదయం అయ్యింది - గయ
- ❖ గౌతమ బుద్ధుడు అశ్వర్థ వృక్షం కింద ఎన్ని రోజులు కూర్చుని తపస్సు చేయగా ఆయనకు జ్ఞానోదయమైంది - 40రోజులు
- ❖ బుద్ధుడు మొదటిసారిగా ప్రసంగించినది - సారనాథ్
- ❖ బుద్ధుడు మొదటిగా ఐదుగురు శిష్యులకు చేసిన జ్ఞాన బోధ - ధర్మ చక్రపరివర్తన
- ❖ బుద్ధుని శిష్యుడైన మగధరాజు ఎవరు - అజాత శత్రువు
- ❖ బుద్ధుని బోధనలు - ఆర్య సత్యాలు
- ❖ జైన, బౌద్ధ మతగ్రంధాలు ఏ భాషలో రచించారు - ప్రాకృతం
- ❖ బౌద్ధ మత పవిత్ర గ్రంధాలు - త్రిపీఠకాలు
- ❖ జైన పవిత్ర గ్రంధాలు - అంగములు
- ❖ ఎల్లోరా ఏ రాష్ట్రంలో కలదు - మహారాష్ట్ర
- ❖ ఇరాక్ పూర్వనామం - పర్షియా
- ❖ పర్షియా చక్రవర్తి మొదటి డేరియస్ ఏ సంవత్సరంలో భారతదేశంపై దండెత్తాడు - క్రీస్తుపూర్వం 516
- ❖ అలెగ్జాండర్ ఏ సంవత్సరంలో భారతదేశంపై దండెత్తి వచ్చాడు - క్రీస్తుపూర్వం 327
- ❖ అలెగ్జాండర్‌ను ఎదిరించకుండానే లొంగిపోయిన తక్షశిల రాజు ఎవరు - అంబి
- ❖ జీలం, చినాబ్ నదుల మధ్య రాజ్యాన్ని పాలిస్తూ అలెగ్జాండర్‌ను ఎదిరించిన భారతీయ పాలకుడు ఎవరు - పురుషోత్తముడు
- ❖ పురుషోత్తముని బిరుదు - పోరస్
- ❖ అలెగ్జాండర్ ఎక్కడ కన్నుమూశాడు - బాబిలోన్
- ❖ అలెగ్జాండర్ ఎప్పుడు మరణించాడు - క్రీస్తుపూర్వం 324
- ❖ భారతదేశం మీద పారశీకుల (పర్షియన్) దండయాత్రలు ఏ శతాబ్ధంలో ప్రారంభం అయ్యాయి - క్రీస్తుపూర్వం 6వ శతాబ్ధం
- ❖ అలెగ్జాండర్ ఏ రాజ్యానికి చెందినవాడు - మాసిడోనియా
- ❖ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య బిరుదు - ఆంధ్రరత్న
- ❖ చీరాల-పేరాల పోరాటం నాయకుడు - దుగ్గిరాల గోపాలకృష్ణయ్య

-సేకరణ వై.ఎల్. రవిరాజు.

# పునరుత్థాన దినమా? ఈస్టరా?

సైమన్ డేనీ

బైబిల్ మొత్తంలో 'పస్కా' అనుమాట 76 సార్లు వుంటుంది. ఈ మాట హిబ్రూ భాష. ఇంగ్లీషులో "పాస్ ఓవర్"అంటారు. తెలుగులో–హిబ్రూ భాషలో మాటనే "పస్కా"అని వాడబడింది. దాని అర్థం "దాటిపోవుట." క్రొత్తనిబంధన గ్రంథంలో "పస్కా" అనుమాటను 26 సార్లు తెలుగులో కూడా "పస్కా" అనే అనువాదం చేసారు. "పులియని రొట్టెల పండుగ ఎనిమిది రోజుల్లో మొదటి రోజున పస్కా పశువును వధిస్తారు. ఇంగ్లీషు బైబిల్లో కూడా ఈ మాట "పాస్కా" లేక "పాస్ ఓవర్" పండుగగా అనువదించబడింది. కాని ఒకే ఒక్క చోట, ఆదికాండము 12:4లో మాత్రం "ఈస్టర్" అనువదించబడింది. ఇది సైతాను చొప్పించిన మాట. అనువాదకులు శరీరకళ్ళు, ఆత్మీయకళ్ళు, సైతానుచేత మూయబడి చేయబడిన పనియిది. యిది పస్కా పండుగకు గాని, యేసుక్రీస్తు విశ్వాసానికి గాని యిసుమంతైనా సంబంధంగాని, అర్థంగాని లేనిమాట. ఇది అత్యంత దురదృష్టకరమైన, ఏ మాత్రం అర్థం పర్థంలేని మాట–అనువాదం.

ఈస్టర్ పండుగ క్రీస్తుకు చాలా కాలం క్రితమే జరుగుతూ వున్న పండుగ. ఇది క్రీస్తు విశ్వాసులకుగాని, క్రీస్తుకుగాని సంబంధించిన పండుగ కాదు, పేరుకాదు. బబులోను (బాబిలన్) దేశంలో "ఇష్ఠర్"అనేపేరు. అలాగే సేక్సానుల దేవత "ఈస్టర్" అనేది "అష్తారోతు" దేవత, సీదోను, సిరియా దేశాల్లో "వీనస్" – పాతనిబంధన గ్రంథంలో "అష్తారోతు"గా పిలువబడింది. ఇశ్రాయేలు అనబడిన యెహోవా



దేవుని బిడ్డలు ఈ "అష్తారోతు" దేవతను (స్త్రీని) పూజించి, దేవునికి జుగుప్సను, అసహ్యాన్ని పుట్టించి, వాంతి వచ్చేటట్లు చేసారు. 1సమూయేలు 7:3, 1రాజులు 11:5,33 (11:1-3 వరకు చదవండి) 2రాజులు23:13, మొగుండ్రని రొట్టెలమీద సిలువ గుర్తువేసి, కాల్చి, ఈ పండుగరోజుల్లో తినేవారు. ఈ సిలువ గుర్తు బబులోను (బాబిలన్) అన్యమతాల్లో వున్న గూడార్థంతో కూడిన గుర్తు–జీవానికి గుర్తు. దేవతలను ఆరాధించే టపుడు ఈ గ్రుడ్లను అందంగా, రంగులు వేసి, అలంకరించేవారు. వాటినే "ఈస్టర్ ఎగ్స్" అంటారు. ఆకాశంలో నుండి ఒక మహా గ్రుడ్డు యూఫ్రటీస్ నదిలో పడడం, ఆ నదిలో వున్న చేపలు ఆ గ్రుడ్డును ఒడ్డుకు చేర్చడం, ఆ తర్వాత పావురాలు ఆ గ్రుడ్డుని పొదగడం, దానిలోనుండి "అష్తార్త్" లేక "ఇష్తార్" అనే మన ఈస్టర్ దేవత పుట్టడం జరిగిందట ! ఇలాంటి కాకమ్మకథలు, మనదేశంలో కోకొల్లలు !!


ఈస్టర్, క్రిస్మస్, మరియమ్మ పండుగ, లెంటు (శ్రమకాలం పండుగ) యింకా ఎన్నో బబులోను దేశపుపండుగలు క్రీస్తుకు కొన్నివందల సంవత్సరాలకు ముందే ఆచరించబడుతూ వుండేవి. ఈ పండుగలలో దేనికీ, క్రీస్తుతోగాని, క్రైస్తవ విశ్వాసంతోగాని ఏమాత్రం సంబంధంలేదు.

అలా అయితే క్రైస్తవులు చేసుకునే ఈస్టర్ పండుగ సంగతేంటి? యిది మంచిప్రశ్న, అందరూ ఎవరికివారే అడుక్కోవలసిన ప్రశ్న. సమాధానం క్రైస్తవనాడులోనే వుంటుంది. అది బైబిల్లో నుండి వచ్చింది. మరి దాని సంగతి చూద్దామా? ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో 8వ తేదీన ప్రపంచం అంతా అత్యంత ఉత్సాహంతో జరుపుకునే పండుగ పేరు"పునరుద్ధాన పండుగ" లేక "ద డే ఆఫ్ రెజురెక్షన్" అంటారు గాని అది "ఈస్టర్" కాదు, "ఏరాయి అయితేనేం పళ్ళూడగొట్టుకొడానికి అనుకుంటున్నారా? సైతాను లోకానికి నాయకుడు లూసిఫర్. మరణాన్ని జయించినవాడు యేసుక్రీస్తు – ఆ పేరు ఈయనకు ఈయన పేరు వాడికి పెట్టి చూడండి–ఏమవుతుందో !

ఆదికాలంలో, పస్కాపశువు యొక్క రక్తం ఏ ద్వారబంధాల మీద అంటించబడిందో, ఆ గృహాలను ఏ విధంగా మరణం దాటుకుని పోయిందో, యిపుడు మనందరికోసం వధించబడిన ఈ యేసురక్తం మన హృదయంద్వారబంధాలపై అంటించుకోకపోతే, మరణం, నాశనం, నరకం మన హృదయాలను దాటిపోకుండా అక్కడే తిష్టవేస్తుంది. చివరకు అగ్ని ఆరని, పురుగు చావని, పండ్లు కొరుకుట వుండే స్థలంలో – నీవుంటావు. మరణాన్ని జయించి తిరిగిలేచిన (గ్రీకుభాషలో "అనాస్టాసిస్") అంటే పునరుద్ధానుడైన (రెజురెక్టెడ్ – ఈస్టర్‌కాదు!)యేసుక్రీస్తు మరల తిరిగి రాబోతున్నాడు.

అపుడు క్రీస్తునందు మృతి నొందినవారు మొదట తిరిగి లేస్తారు. ఆ తర్వాత మిగిలిరవారు తిరిగి లేస్తారు, అపుడు మహాతీర్పు జరుగుతుంది. పరలోకమా? నరకమా? నీవు యిక్కడ ఏమి విత్తుతున్నావో అక్కడ ఆ పంటనే కోస్తావు చదువరీ !!

## ఎయిడ్స్‌కు సరికొత్త చికిత్స



ఎయిడ్స్ వ్యాధి కారక హెచ్ఐవిని శరీరం నుంచి తొలగించడానికి వీలయ్యే మార్గాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. మ్యాక్స్ ప్లాంక్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మాలిక్యులార్ సెల్ బయాలీ అండ్ జెనెటిక్స్ హాంబర్గ్ విశ్వవిద్యాలయానికి చందిన హెన్‌రిచ్ పెటే ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎక్స్‌పెరిమెంట్ వైరాలజీ అండ్ ఇమ్మ్యునాలజీ సంస్థలకు చెందిన పరిశోధకుల బృందం హెచ్ఐవి దాడికి గురైన కణాల నుంచి వైరస్‌ను తొలగించగల 'Tre' అనే ఎంజైమ్‌ను సృష్టించింది. దాడికి గురైన కణంలోని హెచ్ఐవి జన్యుపదార్థాన్ని గుర్తించి 'Tre' ఎంజైమ్ దాన్ని కణం నుంచి వేరుచేయగలదు. 'Tre' వంటి ఇతర ఎంజైమ్‌ల సాయంతో హెచ్ఐవి సోకిన కణాల నుంచి వైరస్‌ను సమర్థంగా తొలగించవ్చని వీరు భావిస్తున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న చికిత్స మార్గాలేవీ శరీరం నుంచి హెచ్ఐవిని పూర్తిగా తొలగించలేవు. కేవలం వైరస్ సంఖ్య అభివృద్ధి చెందకుండా నియంత్రించి రోగి జీవితకాలాన్ని పొడిగించగలవు. పరిశోధనాలయ పరిస్థితుల్లో మూడు–నెలల వ్యవధిలో 'Tre' హెచ్ఐవి సోకిన కణాల నుంచి వైరస్‌ను పూర్తిగా తొలగించింది. 'Tre' ను ఉపయోగించే మెరుగైన చికిత్స విధానం అందుబాటులోకి రావాలంటే ఇంకా ఎన్నో పరిశోధనలు చేయాల్సివుంటుందని 'Tre' రూపకల్పనలో కీలకపాత్ర వహించిన భారతీయ పరిశోధకురాలు ఇంద్రానీ సర్కార్ పేర్కొన్నారు.

RNI APTEL/2006/17980 "యేసుక్రీస్తు అందరికి ప్రభువు" –బైబిల్ Postal Regd. No. VSP-142/07-09

యేసుక్రీస్తును ఆశ్చర్యకరరీతిలో జ్ఞానయుక్తంగా వివరిస్తూ తక్కువ సమయంలో ఎక్కువ ప్రాచుర్యం మరియు కేంద్రప్రభుత్వం, పోస్టల్ రిజిస్ట్రేషన్ పొందిన మొట్టమొదటి పక్షపత్రిక.

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY
CIRCULATED IN ANDHRA PRADESH

e-mail: christavanaadu1@yahoo.co.in
y_kanakaraju1@yahoo.co.in

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

1st Anniversary

ప్రియమైన దేవునివారలారా!

క్రైస్తవనాడు ఆధ్యాత్మిక సామాజిక పక్షపత్రిక ప్రారంభించబడి దిగ్విజయంగా మొదటి సంవత్సరం పూర్తిచేసుకోబోతుంది. కాబట్టి క్రీ॥శ॥ 2007 ఆగష్టు ద్వితీయార్థంలో తొలివార్షికోత్సవం సందర్భంగా క్రైస్తవనాడు ప్రత్యేకంగా రూపుదిద్దుకొంటుంది. క్రైస్తవనాడులో మీ ప్రకటనలేవైనా ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాలకు తెలుస్తాయి. ఇదొక ప్రత్యేకతగా గుర్తించబడింది. ఈ ప్రత్యేక వార్షికోత్సవ సంచికను మల్టీకలర్‌లో రూపుదిద్దుటకు మీ వంతు సహకారాన్ని మేము కోరుతున్నాం. మీ "వాణిజ్య ప్రకటనలు" "సంఘాల చరిత్ర, కార్యక్రమాలు" "సంస్థలు, సేవాకార్యక్రమములు" "దేశసౌభాగ్యానికి దోహదపడే అంశాలు" "సంస్థల వివరాలు, అధిపతుల వ్యక్తిత్వ, నాయకత్వ ఆధిక్యతలు" మొదలగునవేవైనా మాతో పంచుకొని, తద్వారా అశేషాంధ్ర క్రైస్తవనాడు పాఠకులకు తెలియజేయాలనే మా అభిలాషను ఆశీర్వదించాలని ఆశిస్తున్నాము. మీరు ఇవ్వదలుచుకున్న వివరాల కొరకు మీ పిలుపుకై మేము వేచియున్నామని గుర్తుంచుకుంటారని నమ్ముతున్నాం. ఈ ప్రత్యేక సంచికలో సమకాలీన విషయాలతోబాటు, బైబిలునందు అనేక ఆశ్చర్యకర సంగతులు, అంశాలు వివరించబడతాయి. బైబిలుపై మీకున్న సందేహాలు తీర్చుకొనుటకు సమయం తక్కువ వుంది. కాబట్టి మీకున్నటువంటి సందేహాలను మాకు వ్రాసి తగు జవాబు ప్రత్యేక సంచికలో పొందగలరు. ఆసక్తిగలవారు వెంటనే వ్రాయండి. యేసుక్రీస్తు కృప, దేవుని ప్రేమ, పరిశుద్ధాత్మ సహవాసం మనందరికిని తోడైయుండును గాక!

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమపరచబడు నిమిత్తమును... మా కొరకు ప్రార్థించుడి –బైబిల్

సంప్రదించండి : 17-108, సంజయ్‌గాంధీ కాలనీ, దుర్గాగుడి వెనుక
హనుమంతవాక జంక్షన్, విశాఖపట్నం – 53040
9849134647, 9393121588, 9866113513

చదవండి! చదివించండి!! సహకరించండి!!!

గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.

# మినిస్ట్రీలు

ధారావాహికం-16

- ఎడిటర్

## చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

✶ యెహోవానగు నేను నిన్ను మొత్తవాడనై యున్నానని నీవెరుగునట్లు నీయెడల కటాక్షముంచకయు కనికరము చూపకయు నుందును, నీ ప్రవర్తన ఫలము నీవనుభవింపజేసెదను

# కె.ఎ.పాల్ × కాంగ్రెస్

## బైబిల్ ప్రామాణికంగా ఒక సమీక్ష





## క్రీ॥శ॥ 2007 జూన్ నెల క్రైస్తవలోకంలో విస్మయం!

## ఘాటుగా స్పందించిన ప్రభుత్వం !!

## కె.ఎ.పాల్ వాదనలను బలపర్చని, సహకరించని క్రైస్తవులు?..

## పిచ్చిప్రేలాపనలుగా జమకట్టబడిన కె.ఎ.పాల్ వాదనలు

## క్రైస్తవులకిది తగునా? అని ప్రశ్నించిన విజ్ఞులైన క్రైస్తవులు

*(గత సంచిక తరువాయి...)*

ఇవన్నియు వారి టివి ప్రోగ్రామ్‌లలో మామూలే! ఇంతకుముందు ప్రోగ్రామ్‌లలో ప్రధాని, మంత్రులు మొదలగు వారితో విందుభోజనాలు ఆరగిస్తున్నట్లు చూపేవారు. దానితో తమ ఖ్యాతి లోకప్రసిద్ధి చెందుతుందని భావించేవారేమో మరి! వాటిని చూసినప్పుడు పండితులైన క్రైస్తవులకు గుర్తొచ్చే దేవుని మాట.

**✶"సుకుమార భోజనము చేయువారు దిక్కులేక వీధులలో పడియున్నారు"**

క్రీస్తుపేరుతో ఆస్తులు కూర్చుకుంటూ... అంతస్తులు నిర్మించుకొనువారెవరైనను దేవుని ఉగ్రతకు పాత్రులగుదురని ఎంత వేగిరంగా గుర్తిస్తే అంతమంచిది. లేకపోతే కె.ఎ.పాల్ పరిస్థితే వారికిని దాపురించవచ్చని అందరికి చూపిన సూచనగా కె.ఎ.పాల్ జీవితాన్ని భావించవచ్చని భక్తిపరులైన క్రైస్తవులెందరో హితవుపలుకుతున్నారు.

వీరి మీటింగులలోనూ, టివి ప్రోగ్రామ్‌లలోనూ రాజకీయులను, ప్రముఖులను ప్రత్యేకంగా చూపుతారు. "లోకంలో ఘనులు" అనుకునే వారితోనే మా స్నేహాలు అనే సంకేతాలు విశ్వాసులకు, ప్రజలకు పంపుతున్నట్లు అనిపిస్తుంది. అలా వారితో ఉండుటను ఎవరూ ప్రశ్నించరు. దైవసేవకులైన వారు "లోకంలో" ఎంత చిన్నవారైనా ఆధ్యాత్మికత అనేశక్తి వల్ల వారిని అందరికంటే ఘనులుగా లోకం భావిస్తుంది. విశ్వాసులైనా, ప్రజలైనా నేటిదినాల్లో ఆధ్యాత్మికులకు ఇచ్చే గౌరవం అటువంటిది. అంతెందుకు.... సాక్షాత్తూ ఒకప్పటి దేశప్రధానిగా పనిచేసిన మన తెలుగువాడైన పి.వి.నరసింహారావు సత్యసాయి కాళ్లమీద పడిన వైనం ఎవరు మరచిపోగలరు? ఆయన వరవడినే ఎందరో రాజకీయనాయకులు స్వాముల, బాబాల కాళ్ల వద్ద కూర్చుంటూ, కాళ్లకు దండాలు పెట్టుట మనకు తెలియనిదేం కాదు. దేవునికి ప్రతిరూపాలుగా వారు ఆధ్యాత్మికులను భావించుట వల్ల ఆవిధంగా ప్రవర్తించి ఉండొచ్చు. ఎవరి అభీష్టం వారిది. దేశంలో అత్యున్నత పదవుల్లో ప్రముఖమైనది ప్రధాని పదవి. దాంట్లో ఉండి పి.వి. అలా చేయుట ఆనాడు అనేక విమర్శలకు తావిచ్చిందని తెలియనిదెవ్వరికి? ఎందరికో తెలిసిన సంగతే! అంతటి విలువ ఆధ్మాత్మికులకు ఈదేశంలో ఉందని గుర్తుచేయుటకే ఈ అంశం ప్రస్తావించబడింది. గమనించగలరు. మరి కె.ఎ.పాల్, కె.డి.రాజులు ఏర్పరచిన సభల్లో వీరు ఆధ్యాత్మికతను పుణికిపుచ్చుకొని దేవునికి ప్రతిరూపాల్లా కనబడుతున్నారా? ఆలోచించండి! రాజకీయులు, లోకప్రసిద్ధులైన వారిలో వీరూ కలగలసిపోయి కనబడతారు. దైవసేవకునిగా ఒక ప్రత్యేకతను కనబరచలేకపోయినట్లు స్పష్టంగా చూపరులకు తెలుస్తుంది. అందువల్లే వీరు దేవునికి దూరమైపోయుంటారని భక్తులైన క్రైస్తవులెందరో అభిప్రాయపడు తున్నారు. వారి అభిప్రాయాల్ని బలపరచు దైవ లేఖనాన్ని చూపిస్తున్నారు. ఆలేఖనమేమిటో మీరును చదవండి.

**✶"యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు - "నరులను ఆశ్రయించి శరీరులను తనకాధారముగా చేసుకొనుచు తన హృదయమును యెహోవా మీద నుండి తొలగించుకొనువాడు శాపగ్రస్తుడు"**

ప్రియులారా ఏదేమైనా సరే కె..పాల్, కె.డి.రాజులు క్రీస్తునందు సహోదరులని భావించి వారి కొరకు, వారి మార్పు కొరకు ప్రార్థించవలసిన అవసరత క్రైస్తవులకు ఉందని ఎరిగి ప్రార్థిద్దాం.అలాంటి వారు మరలా సేవలో బహుబలంగా వాడబడితే సేవ ఆంధ్రాలోనే కాక యావత్తు లోకంలో విస్తరిస్తుంది. సేవలో వున్న వారు మార్గం తప్పితే శిక్షించి సరిచేయుట దేవునికి తగును. కాబట్టి జరిగినదాన్ని మరచి జరుగబోవు సేవ మరెంతో గొప్పదని తలంచి వారు పూర్వవైభవాన్ని పొందాలని, తద్వారా అనేక సేవకులు బలపడాలని ప్రార్థించుట ఎంతైనా అవశ్యం. ముందు ముందు రోజుల్లో ప్రభువు కార్యాలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే! ఏది చేయుటకైనా ప్రభువు సమర్థులేయని మనకు తెలుసు. యేసుక్రీస్తు అంతటా అన్నిటి సమర్థులే సుమా!

**✶ యెహోవానగు నేనే ఘనమైన చెట్టును నీచమైనదిగాను, నీచమైన చెట్టును ఘనమైనదిగానూ చేయువాడ"నియు......**

**✶ కృంగజేయువాడును లేవనెత్తువాడును ఆయనే**

**✶ తూర్పు నుండియైనను, పడమట నుండియైనను అరణ్యము నుండియైనను హెచ్చు కలగదు. దేవుడే తీర్పు తీర్చువాడు. ఆయన ఒకని తగ్గించును. ఒకని హెచ్చించును.**

**ముందు ముందు రోజుల్లో క్రైస్తవులెలా మసలుకొని తనయెడల "భయభక్తులు" కలిగి ఉండాలో రుచి చూపించిన ప్రభువైన యేసుక్రీస్తు అని బహిరంగంగానే చర్చిస్తున్న భక్తిపరులైన క్రైస్తవులు.**

**హెచ్చించిన దేవుడే పడద్రోయ సమర్థుడని భయం కలిగి జీవించాలని లేఖన పండితులైన వారి హెచ్చరిక!**

**ఎడిటర్ ఫోన్ నెంబర్ మారినది**

**గమనించగలరు**

**సెల్ : 9346960601**

RNI APTEL/2006/17980




# కృతజ్ఞతలు

రెండవ సంవత్సరంలోకి క్రైస్తవనాడును ప్రవేశపెడుతున్న మన తండ్రియైన దేవునికి స్తోత్రములు. నిరంతర ప్రవాహిణిలా తనను గూర్చి వ్రాయు జ్ఞానం ఎప్పటికప్పుడు ప్రసాదిస్తూ ఆదరిస్తున్న మన ప్రభువైన యేసుక్రీస్తుకు స్తోత్రములు. సహనం, శాంతి, సమాధానం, క్షమాగుణం, నిరంతర సహాయం, దయ మొదలగు అనేక గుణాలను తన జీవనంలో చూపుతున్న యుపిఎఫ్ అధినేత బిషప్ డా॥కె.జాన్‌పీటర్ మరియు సహవాసకుల స్నేహపూర్వక వాతావరణంలో ఒక సంవత్సర కాలం ఇట్టే గడిచిపోయింది. క్రైస్తవనాడు' ఆధ్యాత్మిక సామాజిక పక్షపత్రిక స్థాపించి అప్పుడే ఒక సంవత్సరం అయిందా! అని మాకే అన్పిస్తుంది.దేవుని దయయందును మనుష్యుల దయయందును వర్ధిల్లుచుండెను అనే వాక్యం మాయందును నెరవేరుస్తున్న ప్రభువుకు కృతజ్ఞతాపూర్వకస్తుతులు. ఆవిధంగానే డా॥కె.జాన్‌పీటర్ మరియు యుపిఎఫ్ వారు అందిస్తున్న సహకారాన్ని బట్టి వారికి పత్రికాముఖంగా కృతజ్ఞతలు చెప్తున్నాం. ప్రభువు డా॥కె.జాన్‌పీటర్‌ను వారి కుటుంబాన్ని మరియు యుపిఎఫ్ టీమంతటిని బహుగా ఆశీర్వదించాలని ఆశిస్తున్నాం. వారు మరెందరికో మాదిరి చూపులాగున వారు చేయు దైవకార్యక్రమాలను దీవించాలని యేసుక్రీస్తు నామమున మన తండ్రియైన దేవుని వేడుకుంటున్నాము.

క్రీస్తుసేవలో బహుబలంగా వాడబడుచున్న డా॥కె.జాన్‌పీటర్ లాంటి వారిని గూర్చి ప్రార్థించవలసిన అవసరత ప్రతి క్రైస్తవ కుటుంబానికి ఉందని గుర్తెరిగి ప్రార్థిద్దాం.

- ఎడిటర్





Bishop Dr.K.John Peter
Founder & Director
United Pastors Fellowship



## కొత్తపెంటగ్రామం, విజయనగరం జిల్లా

పాస్టర్ లాజరస్ కాపరిగావున్న యేసు క్రీస్తు ప్రార్థనామందిర తొలి వార్షికోత్సవం సందర్భంగా కూటములేర్పరచారు. మూడు దినాల్లో ఒకరోజును సేవకుల సదస్సుకు వినియోగించుట యుపిఎఫ్ ఆనవాయితీ. ఈ సందర్భంగా బిషప్ డా॥కె.జాన్‌పేటర్ గత సంవత్సరం తమ యుపిఎఫ్ ద్వారా నిర్మించి ప్రతిష్ఠించిన మందిరంలో ప్రసంగించి కావరులను బలపరిచారు. పాస్టర్ లాజరస్ వయసు నందు పెద్దైనను ఎంతో హుషారుగా నాటి కూటమిలో అగుపిం చారు. తాను మొదట్లో ఎంత కష్టపడి సువార్త చేసి సంఘాన్ని కట్టానో దాన్ని కాపాడుకొనుటలో నేటికిని అదేవిధంగా సేవలో కష్టపడుటకే ఇష్టపడతానని చెప్పారు. ఒక దశలో ఆయన బిషప్ డా॥ కె.జాన్‌పేటర్‌ను గూర్చి చెప్తున్న ప్పుడు కళ్లు చెమ ర్చుట కూడిన వారందరికి స్పష్టంగా కనిపిం చింది. ఆయన బిషప్ డా॥కె. జాన్‌పేటర్ గురించి చెప్తూ ఆయన మమ్మల్నెంతో ఆదు కుని ఆదరించారని ఆయనే మా పోష కులని, మమ్మును దైవి కంగా ఎంతో చక్కగా నడువు మార్గదర్శ కులని సంఘం ఎదుట సాక్ష్యమిచ్చారు. అటువంటి సేవకులెందరినో ఆదరిస్తున్న బిషప్ డా॥కె. జాన్‌పేటర్ మరియు వారి కుటుంబస్థులు ఎంతో ధన్యత ను కూడగట్టు కుంటున్నారని కూడిన కావ రులు, స్థాని కులు చెప్పు కుంటూ ఆనందించుట ఆ ప్రాంతంలో స్పష్టంగా కనిపించింది.

బిషప్ డా॥కె.జాన్‌పేటర్ తన ప్రసంగంలో రూపాంతరమును గూర్చి వివరిస్తూ మన జీవితాల్లో కూడా రూపాంతరము చెందువారిగా కన్పించాలని చెప్పారు. అలా రూపాంతరము చెందువారిగా కన్పించాలంటే సజీవయాగముగా మన శరీరాలను ప్రభువుకై సమర్పించుకోవాలని హితవు పలికారు. శరీరాశలను జయించాలని చెప్పారు. జయించు టకు మనలోనున్న అంధకార సంబంధ క్రియలను విసర్జించాలని చెప్పారు. పగటివారముగా మన గూర్చి వ్రాయబడి యున్నట్లు మన క్రియలు వెలుగు సంబంధమైనవిగా ఉండాలని చెప్పారు. పగటి పూట నిర్భయంగా ఎలా సంచరిస్తామో ఆలాగున పగటికి సంబంధించిన క్రియలను మాత్రమే చేయాలి. ఆత్మలో తీవ్రత కలిగి జీవించాలి. మనలో అంధకార సంబంధ క్రియలకు చోటిస్తే దేవునికి తెలుస్తాయని భయం కలిగి జీవించాలని హితవు పలికారు. మనం చేయు క్రియలే మనకు సాక్ష్యాలుగా నిలుస్తాయని చెప్తూ ముగించారు.





## మొదటివార్షికోత్సవం జరుపుకున్న విశాఖపట్నం, పెదగంట్యాడలోని హెర్మోను ప్రార్థనామందిరం



బిషప్ డా॥కె.జాన్‌పేటర్ మరియు యుపిఎఫ్ వారి ఆధ్వర్యంలో 2006లో నిర్మించి, ప్రతిష్టించబడిన మందిరమే హెర్మోను ప్రార్థనామందిరం. పాస్టర్ దయానందం దంపతులు ఎన్నో వ్యయప్రయాసలతో సంఘాన్ని నడిపిస్తున్నారని తెలుస్తుంది. మందిరం నిర్మించబడిన తరువాత ఆ ప్రాంతమంతా బహుగా అభివృద్ధి చెందిందని విశ్వాసులు చెప్తున్నారు. అందువల్ల ఆ ప్రాంతంలో స్థలతగాదాలు అరకొర జరుగుచున్నట్లు వినికిడి. ఈ వివాదాలు సంఘానికి కూడా వ్యాపించినట్లు తెలుస్తోంది. ఈ విషయమై పరిసర ప్రాంతవాసుల ఇక్కట్లు తీరులాగున ప్రార్థించాలని సంఘ విశ్వాసుల కోరిక.

పాస్టర్ దయానందం ఉద్యోగం సేవకై విడిచినట్లు చెప్తున్నారు. పాస్టరు దంపతులను గూర్చి విశ్వాసులు మంచి సాక్ష్యం ఇస్తారు. ముందు ముందు రోజుల్లో సంఘాభివృద్ధి అన్ని విషయాల్లోనూ ఎలా ఉంటుందో చూడాలి. పాస్టర్ దయానందం దంపతులను యుపిఎఫ్ ఫౌండర్ & డైరెక్టర్ బిషప్ డా॥కె.జాన్‌పేటర్ అన్నివిధాలుగా ఆదరిస్తున్నారని తెలుస్తుంది. ఈ సంవత్సరంలో సంఘం బలపడినట్లే కనిపిస్తుంది. సుమారు 30 మందివరకు బాప్తిస్మాలు పొందారని చెప్తున్నారు. సంఘం కొరకు, సేవకొరకు ప్రార్థించవలసిన అవసరత ప్రతి క్రైస్తవునికి ఉందని గుర్తెరిగి ప్రార్థిద్దాం. రాబోయే రోజుల్లో ప్రభువు సేవ బహుగా విస్తరించాలని వేడుకుందాం.





Printed & Published and Edited, Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, Behind Durga Temple, Visakhapatnam - 530 040, Andhra Pradesh, Ph : 9346960601, E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20